తీసిపారేశారు. తెల్లటిబట్టలు కట్టుకున్నారు. జపం చాలించేరు. వెధవావిడతో లోపలికెళ్ళి గదితలుపు వేసుకున్నారు. తెల్లవారకట్ల మూడుగంటలయ్యే టప్పటికల్లా గదితలుపులు విడిపోయేయి. స్వామి తొందరగా యప్పట్లా కాషాయిబట్టలు ధరించి, లేడిచర్మంమీద తులసిపూసలతావళాలు ధరించి స్ఫటిక మాల తిప్పుతూ తయ్యారయ్యేడు !; వెధవావిడ యెదురుగ తావళంతిప్పుతూ, కళ్లుమూసుకొని కూర్చుంది. యీ ముచ్చటంతా కనిపెట్టాడుకాపు. అమ్మ. దొంగ ముండాకొడకా అనుకున్నాడు. వూళ్లోకెళ్ళాడు వృదయాన్నే, పెద్దపిన్నలని పోగుచేశాడు. సంగతంతా చెప్పేశాడు. ఆనాడు సాయింత్రం వాళ్లకి చాటుగా తను కనిపెట్టిందంతా చూపించాడు అద్దం కట్టినట్టు. యిదంతా కనిపెట్టి తెల్లారే టప్పటికి వురాయించాడు స్వామి.

భయభక్తులు లేకుండా, స్వతంత్రించి వస్త్రావాహనాలు పోగొట్టినందుకు చివాట్లు తిన్నారు సువాసినీలు. తృపడుచు వెధవ కూతుళ్లను పరపురుషుని వద్ద వేదాంతముకు వప్పజెప్పిన తల్లిదండ్రిలు యిల్లుదూరేరు సిగ్గుదెచ్చుకొని. తేనెభాషలతోకూడిన మెట్టవేదాంతం పొట్టకోసమను ప్రపంచజ్ఞానంలేని పెద్దమనుష్యులు దబ్బుతెగలేసుకున్నామని విచారించేరు.

---

# నిక్ నేమ్సు యొక్క ప్రభావము

కాంచనపల్లి వేంకటరంగారావుగారు.

కాలగమనం వాయువేగముతో సాటిఅని చెప్పొచ్చు నాజీవితములో జరిగిపోయిన విషయాలన్నీ నామనోవీధిలో శిలాశాసనాలవలె నాటుకపోయాయి. నేను ముసిలితనాన్ని పొందడం, Dentist నాబొక్కిడవడలుచూచి జాలిపడి మరమ్మత్తు చేయడానికి సన్నాహపడుతూవుండేవాడు గాని లాభం లేకపోయిగాజోలు వూరుకున్నాడు. అస్వాభావికమగు వస్తుజాలసమ్మేళనలతో ప్రసిద్ధమగు కాటికి జవసత్వాలు కలిగించి నూతనత్వం యివ్వలేరని విధిని మించినది మరొకటిలేదని వయసొచ్చిన కొన్నాళ్ళకు తెలిసింది. జీవితపరిమాణం చాలాతక్కువ. అతక్కువ కాలంలోనే మెక్కువపరిణామాలు చెందడంకూడా సహజం. చాలామంది జీవితం కడు దుర్భరంగా వెళ్ళిస్తూయుంటారు. ఏకొలదిమందో మరికొన్నాళ్లుయింకా బ్రతికుంటే బాగుండునని అనుకొనేవారు కూడా లేకపోలేదు. బ్రతకడానికి అంతఆశ నాకూను.

పైమోస్తరు వేదాంతలోపడి నేనోనాడు ఆలోచించుకుంటూ కుంపటిముందు కూర్చుంటే, చిన్నతనపు నాచరిత్ర, విద్యార్థిదశ, వివాహావస్థ, కార్యకలాపాలు, కుటుంబపోషణ (సంతానకాండ) యివన్నీ జ్ఞాపకంవచ్చాయి వొకటితరువాతి నొకటిగా సముద్రంలోవచ్చే పెద్దపెద్ద కెరటాల్లాగ. ఇంకా మెన్నో సంగతులు నామనఃపథమునుండి పరువిడజొచ్చాయి కాని, అన్నిటిలో ముఖ్యంగా నానిక్కులువిషయమైయునచరిత్ర మరపునకురానిది. 'మరవరానిది' అనిపించేది

కూడాన తలచుకున్నప్పుడల్లా. ఆ దేశలం పుసకము మెప్పుడూ వస్తూయుండేది కాలేజీజ్ఞాపకంరాగానే లార్డుమింటో ప్రభువు మనకు గావించిన ఘనకార్యాలు, రిఫారమ్సు, రంజత్ సింగ్, టోక్లక్ మహాశయుల Breif జీవితచరిత్రలు, గజినీమహమ్మద్ దండయాత్రలు, వాటి తేదీలు, యివన్నీ చెప్పే హిస్టరీ ప్రొఫెసర్, షేక్సిపియర్, మిల్టన్, టెన్నిసన్, బైరన్, వర్డ్సువర్తు, షెల్లీ, కేట్సు, వీళ్ళ తాలూకు వర్క్సు, Poetry pieces translate చేయించే యింగ్లీషుమాష్టరు (ఆస్ట్రిచ్) అందరి తరువాత మార్లోలర్ లాంటి లాజిక్ మేష్టరుజ్ఞాపకంవచ్చారు. కాని వీళ్ళ అసలు పేర్లేవో జ్ఞాపకంవచ్చాయిగావు. అందుచేత Nick namesతో కథనడిపించాలసివస్తోంది.

మాలాజిక్ మేష్టరుగార్ని ముందు మనవి చేస్తా. ఇతనిదిచాలా Lengthy Pointed nose అవడంచేత వేలుతోచూపెట్టకుండాప్రతీదీ ముక్కుతోనే గడిపేసేవాడు. కాని పొడుగున్నంగాఅతికినట్లుండేది. కడుపుమట్టుకు దేశీయసారాపీపాలాగు వుండేది. దానికో బెల్టు ఏదో మంచం నవారుబద్దె గజం మూప్పావుది చుట్టబెట్టేవాడు. ధర్మఫారం మూడుసారులు దండయాత్రలుకొట్టి, ఏలాగో ప్యాసయి అనంతరం తలీమాక్లాసులుగూడా ముమారు ఆమోస్త్రరే టెస్టుచేసి, కాలేజీకోర్సు ఎలాగోవచ్చాడట. తరువాత ఎలాగో లాజిక్ ప్రొఫెసర్ అని అనిపించుకున్నాడు. కాని ఇంగ్లీషుమాట్లాడ్డం వస్తేగా! ఎంతసేపు ఆయనవాడే యింగ్లీషుముక్కలు I diot & dunce. ఇంతే. ఇవేమిటో చాలా పెద్దపదాలుగాబోలనినాలాంటివాళ్ళు కొంతమంది అవి నోట్‌చేసుకొని యింటివద్ద డిక్షనరీచూసుకోడంకూడాకద్దు. ప్రతిరోజూ మా గురువుగారు వాడే యీపెద్దపదాలు వాడుతూయుంటే మరిచిపోకుండా యుండొచ్చునని మేము కూడా ఆయనతోటే కలుపుకోరగా అవి వాడుకొంటూయుండేవాళ్ళం. ఇంగ్లీషుబాగారాని మా లాజిక్ ప్రొఫెసరుగూడా మమ్మల్ని ఏమైనాఅంటే డబ్బాకడతాడన్న భయంచేతగాబోలు మమ్మల్ని పొంగవేస్తూ, మేమున్నది వినపడనట్లు నటిస్తూ, మాకునుట్టుకు పెద్దపెద్ద బిరుదులుతగిలిస్తూ చాలా సోషల్‌గాయుండేవాడు.

మాకు లాజిక్ చెప్పినా చెప్పకపోయినా, యేవేవో బిరుదులు మాకుపారేసి, తనPeriod యెలాగో కంప్లీటుఅయిందనిపించుకునేవాడు. మొదట్లో యింగ్లీషుPhrases వాడి మమ్మల్ని లొంగతీసుకోవాలనుకున్నాడు. కుదిరిందిగాదు. ఇకనిక్ నేమ్సుతో వీళ్ళని సద్దించాలనుకున్నాడు గాబోలు ప్రతివాణ్ణి యేదో పేరుపెట్టి పిలవడం ప్రారంభించేవాడు.

ఒకనాడు మాక్లాసు చివర బెంచీలో ఒక మొద్దబ్బాయి తలవాల్చుకొని నిద్రపోతున్నాడు. వాణ్ణి చూచాడు. ఇది లాజిక్ క్లాసన్న జ్ఞానం లేకుండా, నేను టీచ్ చేస్తూన్నానన్నభయమైనా లేకుండా యీడన్ను నిద్రపోతున్నాడే కాళ్ళని గడతన్ని అని వాణ్ణి యేమని పిలవాలో కొంచెం ఆలోచించి (హాలో కింగ్ ఆఫ్ ఝరిక్కో! లేవండి దయచేసి అన్నాడు.

లేచాడు ఝరిక్కోరాజుగారు కళ్ళునులుముకుంటూ ఆవులింతలతో. క్లాసంతా పొట్టపగిలేఅంతనవ్వుతో స్వాగతం యిచ్చారు ఆ కుంభకర్ణమహారాజుగార్కి. ఎందుకు నవ్వుతున్నారో తెలియక మతిపోయి క్లాసందరిమీద కోపంవచ్చింది ఆ మొద్దబ్బాయికి ఏంచేసాడు? ఇంకా యీమోస్తరే continue చేస్తే మరే బిరుదొస్తుందో అని ఆనాటినుంచి జాగ్రత్తగానే నిద్రవిషయంలోని

గా వహించేవాడు.

ఆమరునాడు రామస్వామి అనే మరోవిద్యార్థి, కొంచెం డబ్బున్నవాడు, చక్కనివాడు తెలివైనవాడు ఝరికో మోస్తరే చేశాడు. వీడుగూడా సమకాలికులలో చేర్తాడులాగుందే అయితే వీడు 'ఒరేయ్! మార్క్విస్ ఆఫ్ మెడగాస్కర్! ఝరికో నీకు అన్నా, తమ్ముడా? పోతులాగ క్లాసులో పడుకోడమేమిటి?' అని దబాయించాడు. డబ్బున్నవాడవడంనుంచి ధైర్యంగా నిలబడి తనకొచ్చిన అబిరుదు పుస్తకంలో నోటుచేసుకొని మేష్టరు పెట్టిన చీవాట్లు దులిపేసుకున్నాడు. కాని అబిరుదుతో కొన్ని Letter heads కూడా కొట్టించుకుంటే బాగుంటుందేమో అని ఆలోచనగూడాచేయకపోలేదట.

ఈమోస్తరుగా మాలాజిక్ టీచరు క్లాసుని ర్వాహకంచేయడంనుంచి శుద్ధ మొద్దవతారాలు తక్కువకాలంలోనే ఎక్కువ తయారయినాయి. మధుసూదన్ అనే మరోడు బయలుదేరాడుమా లో. వీడికెంతసేపు దేముడు, పాపం. పుణ్యం అనే వెర్రివెర్రి వేదాంతం ప్రసంగాలే క్లాసులో. లాజిక్ మేష్టరు యిది కనిపెట్టి వీడికిగూడా తగినపేరు 'కార్డినల్ ఆఫ్ కంచ్' అని పారేశాడు. కార్డినల్ తర్వాత 'మాన్‌సియర్ డిమాంట్ ఎవరెస్ట్' అని మరో Jew కూడాలేచాడు మాలోంచి. ఇలాగే క్లాసంతా కొద్దిరోజుల్లో Jems, Dukes, Lords, earls, తో నిండిపోయింది. బలేసరదా అయినరోజులవి. మేష్టరుకి డబ్బాకొట్టడానికి కట్టె పుడుక్కుంటూవుంటే చూచి మరీపడ్డించడానికి చాలా deserving గాయుండేవి ఆరోజులుమరో స్తాయా అటువంటిదినాలు !

... ... ...

కొన్నిసంవత్సరాలు పోయినతర్వాత అసంగతులన్నీ నాస్మృతిపథానికి వచ్చాయియొకనాడు. ఎందుకో నాకూ తెలియదు. బహుశా యిప్పటిరోజులయొక్కవ్యత్యాసాన్ని Compare చేసుకోమనిగాబోలు! అంతేఅయియుండాలి. లేకపోతేచిన్నతనంలో జరిగినవి యిప్పుడు తిరిగి ఎందుకు జ్ఞాపకం రావాలి? వాటిఉద్దేశం ఏదోమాత్రంఅయియుండాలి. మాలాజిక్ మేష్టరు ఒక్కొక్కడికీ ఒక్కొక్కబిరుదుయిచ్చేవాడు. కాని ఒకళ్ళంకూడా నిజానికి ఆబిరుదులు అనుభవించలేకపోయాం కార్యరూపేణా, నుదుటివ్రాతప్రకారం జరుగుతుందిగాని, ఒక్కళ్ళం ఓమనం ఆరీతిని కాగలమా? కింగ్ ఆఫ్ ఝరికో యిప్పుడు చైనాబజారులో ఒకదరిద్రపుషాపులో గుమాస్తాగాయున్నాడు. మార్క్విస్ ఆఫ్ మెడగాస్కర్ ఒకపందులకంట్రాక్టరుక్రింద 20 రూ నౌకరుగా చేస్తున్నాడు. జీతంచాలక ఈమధ్యనే పోలీస్ సయాడనిగూడా తెలిసింది. మాన్‌సియర్ డిమోంట్ ఎవరెస్టుయొకపాడుమెడ్రాసు కాఫీహోటేలులో సెర్వర్‌గా చేరాడు for free meals & 15 Rs Salaryకి. కార్డినల్ ఆఫ్ కంచ్ కల్లుదుకాణంలో చేరాడు అంత వేదాంతం ఏగంగలో కలిసిందో.

అందరికీగల టైటిల్సు వారివారి వుద్యోగాలు వురంగించాను. ఇకనావిషయం మనవిచేస్తా, కొంచెం జాగ్రత్తగావినాలి నాపేరు "డ్యూక్ఆఫ్ దొడ్డబెట్ట" అని యీవరకే చెప్పానుకుంటా. ఎక్కడో గుడ్డిలో మెల్ల కొంచెం అదృష్టంవుండబట్టిగాబోలు నాస్నేహితుడొకడు డాక్టరుపరీక్ష ప్యాసయి బోర్డుకడితే అదిచూచి వాడ్దగ్గిరప్రస్తుతం కాంపౌండరుగాచేరాను. అప్పుడే 30 సంవత్సరాలసర్వీసు అయిపోయింది. ఏంచెప్పేది? మాలాజిక్ క్లాసు gang అంతరికీ పట్టినదశయిది.